ప్రజాశక్తి

బుధవారం 1 మే 2024 8 పేజీలు

కర్నూలు నంద్యాల

రెండు జిల్లాల్లో 'పాణ్యం'

- బరిలో వైసిపి, టిడిపి , సిపిఎం
- ఈ సారి త్రిముఖ పోటీ

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

ఒకే నియోజకవర్గం రెండు జిల్లాల్లోనూ భాగాలుగా విడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో సగం కర్నూలు జిల్లాలో, సగం నంద్యాల జిల్లాల పరిధిలోకి వెళ్లింది. పాణ్యం నియోజకవర్గంలో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాలు ఉన్నాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో ఒక గ్రామం, ఆత్మకూరులో 13 గ్రామలు ఉన్న గడివేముల మండలం పునర్విభజనలో పాణ్యం నియోజకవర్గంలో చేరాయి. ఓర్వకల్లు మండలంలో 2 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో, 18 గ్రామాలు నందికొట్కూరు నియోజక వర్గంలో ఉండేవి. పునర్విభజన తరువాత ఓర్వకల్లు మండలం మొత్తం పాణ్యం నియోజకవర్గంలో చేరింది. కర్నూలు మండలం నుంచి ఒక గ్రామం, కోడుమూరు నియోజకవర్గం నుంచి గ్రామాలు కలిసి కల్లూరు మండలంగా ఏర్పడ్డాయి. ఆ మండలం మొత్తం ఈ నియోజకవర్గంలో చేరింది. తాజాగా చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కర్నూలు జిల్లాలోకి కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నంద్యాల జిల్లాలోకి పాణ్యం, గడివేముల మండలాలు చేరాయి...

సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్

వైసిపి అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి

టిడిపి అభ్యర్థి గౌరు చరితా రెడ్డి

వార్త 3లో

భరోసా లేని బతుకులు

- కార్మికులకు తప్పని వ్యధలు - నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షల్లో కార్మికులు ఉన్నా వారి బతుకులకు మాత్రం భరోసా లేదు. రోజు కార్మికులకు వ్యధలు తప్పడం లేదు. నేడు కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కార్మికులపై ప్రజాశక్తి కథనం..

గని కార్మికులు

అవుకు మండలంలో 6 వేలకు పైగా గనుల్లో పని చేసే కార్మికులున్నారు. ఈ మూడు గ్రామాల పరిధిలో 250 పైగా గనులున్నాయి. ఇందులో పనిచేసే కార్మికులు ఎస్‌సి, బిసి మైనార్టీలే అధికంగా వున్నారు. ఒకరకం కార్మికులు గనుల్లో పని చేస్తే మరో రకం కార్మికులు బండల డిపోలో పనిచేస్తారు. గనుల యజమానులు ఈ కార్మకులకు ముందే కొంత సొమ్ము అప్పుగా ఇచ్చి పనిలోకి తీసుకుంటారు. అప్పు కొద్ది కొద్దిగా చెల్లిస్తూ మిగతా డబ్బులతో కుటుంబాన్ని పోషించుకోవాలి. బండలు ఒక ట్రాక్టర్ లోడింగ్ అన్‌లోడింగ్ కలుపుకొని నాల్గువందలిస్తారు. రెండోరకం కార్మికులు బండల డిపోలలో పనిచేస్తారు. వీరు డిపోలోని బండలను సైజులుగా విడగొడ్తారు. వీరికి పొద్దంత పనిచేస్తే రూ.200

మత విద్వేషాలు రెచ్చగొట్టే

బిజెపి దాని అనుకూల పార్టీలను ఓడించాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ. గఫూర్

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ. గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

ప్రజల మధ్య మత విద్వేశాలు రెచ్చగొట్టే బిజెపి దాని మిత్రపక్షాలను, పరోక్షంగా మద్దతు తెలిపే వైసిపిని ఈ ఎన్నికలలో ఓడించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ పిలుపునిచ్చారు. బళ్లారి చౌరస్తా మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఎస్‌కె.రియాజ్ అధ్యక్షతన డ్రైవర్లు, డ్రైవర్ కం ఓనర్, ఆయా కార్మిక సంఘాల నాయకులతో మంగళవారం ఎంఎ.గఫూర్ మాట్లాడారు. పాణ్యం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2014లో డీజిల్, పెట్రోల్ ధరలను అదుపు చేస్తానని విదేశాల్లో దాచుకున్న నల్ల ధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పిన నరేంద్రమోడీ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజి ఇస్తామని ఇవ్వకుండా ఆంధ్రప్రజలను మోసం చేసిన బిజెపికి

(తరువాయి 3లో..)

అందుబాటులో అత్యాధునిక వైద్య పరికరాలు : కలెక్టర్

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో డెక్సా స్కాన్‌మెషీన్, పునరుద్ధరించిన ఎఎంసి వార్డు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన ఎండోస్కోపీలు, అల్ట్రా సౌండ్ పరికరాలను జిల్లా కలెక్టర్ సృజన మంగళవారం ప్రారంభించారు.

(వార్త 3లో..)

అదనపు బ్యాలెట్ యూనిట్లు : నంద్యాల కలెక్టర్

పోలింగ్ నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు విషయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నంద్యాల జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు సమావేశం నిర్వహించి మాట్లాడారు.

(వార్త 3లో..)

కరపత్రాలను పంపిణీ చేస్తున్న వైసిపి అభ్యర్థి కంగాటి శ్రీదేవి

వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ

సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, మరో సారి అధికారంలోకి తీసుకురావాలని వైసిపి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి అన్నారు. పత్తికొండ పట్టణంలోని మంగళవారం మాజీ ఎంపిపి ఎస్. నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణ దాస్, సర్పంచి కొమ్ము దీపిక, వైస్ సర్పంచి పల్లె కళావతి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్ కలసి హోసూరు రోడ్డు, రాందాస్ నగర్, లక్ష్మీ థియేటర్ వెనకాల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీవీ రామయ్యను గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు నియోజకవర్గాన్ని జగనన్న సాయంతో ఎంతో అభివృద్ధి చేశానని,మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధికి వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధికి బేరీజు వేసుకుని మంచి చేసే పార్టీకే ఓటు వేయాలని కోరారు. గతంలో సంక్షేమ పథకాల కోసం రాజకీయనాయకులు, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, మన ప్రభుత్వ వచ్చిన తర్వాత ప్రతి గడప వద్దకే వాలంటీర్లను నియమించి లంచాలకు తావు లేకుండా సంక్షేమ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నీలకంఠ, పల్లె ప్రతాపరెడ్డి,రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, యూత్ లీడర్ మధు అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, జిల్లా వైఎస్ఆర్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు...

గతంలో అభివృద్ధి చేశాం ఆదరించండి : టిడిపి

ప్రజాశక్తి- క్రిష్ణగిరి

గత టిడిపి ప్రభుత్వంలో మండలంలోని అన్ని గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం అందువల్ల ఈ ఎన్నికలలో టిడిపికి రెండు ఓట్లు వేయాలని పార్లమెంట్ అభ్యర్థి బి నాగరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ.శ్యాంబాబు కోరారు. మంగళవారం మండలంలోని చుంచుఎర్రగుడి, ఒగులపాడు, సంఘాల, ఆగవేలి పోతుగల్లు, గుండ్ల మల్లాపురం తదితర గ్రామాలతో పాటు మజార గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు చుంచు ఎర్రగుడి ప్రకాష్ గౌడ్, పుల్లప్ప, కత్తి నాగేష్, బట్ట వెంకటేష్, గొంగళ్ల మద్దిలేటి, మాజీ సర్పంచి రామాంజనేయులు, రేగులపాడు గ్రామ టిడిపి నాయకులు కత్తి శ్రీరాములు, కత్తి కౌలుట్ల, సంఘాల గ్రామం టిడిపి నాయకులు జయచంద్రగౌడ్, మహేష్ తదితరులు కర్నూలు ఎంపి అభ్యర్థి బస్తిపాడు నాగరాజు, కె.శ్యామ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో జరిగిన రోడ్ షో కార్యక్రమాలలో బస్తిపాడునాగరాజు, కేఇ.శ్యామ్‌బాబు మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలో తన తండ్రి కెఇ.కృష్ణమూర్తి డిప్యూటీ సీఎం గా ఉంటూ మండలంలో ని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించారన్నారు. ప్రస్తుతం ఓట్లు వేసి టిడిపిని గెలిపిస్తే సూపర్ సిక్స్ పథకాలని అమలు చేసి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామన్నారు.

వడదెబ్బ నుండి కాపాడుకోవాలి:సిఎల్ఆర్‌పి

ప్రజాశక్తి- సి బెళగల్

ఉపాధి పని ప్రదేశంలో ఒఆర్ఎస్ ప్యాకెట్లను సేవించి వడ దెబ్బ నుండి కాపాడుకోవాలని సిఎల్ఆర్‌పి సుజాతమ్మ పేర్కొన్నారు. మంగళవారం సి బెళగల్ లోని ఉపాధి పని ప్రదేశాలను ఆమె టిఎ రాంశంకర్ సమక్షంలో తనిఖీ చేశారు. కూలీల హాజరు, కొలతలు పరిశీలించి పని వేళలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఉదయం 7 కంతా పనికి వెళ్లి 11 గంటలకంతా ఇళ్లకు చేరుకోవాలని ఎండ తీవ్రతకు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ప్రచార రథాలను ప్రారంభించిన డిసిసి అధ్యక్షుడు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థి షేక్ జిలాని భాషకాంగ్రెస్ ప్రచార రథాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. బాబు రావు మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలతో మోడీ పతనం ప్రారంభమైందని, కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధాని కాబోయే కాబోతున్నారని రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాబోతుందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, కర్నూల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని బాష, పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, డిసిసి గౌరవ అధ్యక్షులు ఉండవల్లి వెంకటన్న, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, డిసిసి ఉపాధ్యక్షులు బి.బతుకన్న, ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ గుప్త, డిసిసి కార్యదర్శులు అబ్దుల్ హై, మీనిగ రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న డిసిసి అధ్యక్షులు బాబురావుఉ

సిపిఎం ప్రచార బృందానికి సమస్యలు తెలిపిన ప్రజలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : కల్లూరు చింతల ముని ఏరియాలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని మీకు కచ్చితంగా ఓట్లు వేస్తాం మా సమస్యలను పరిష్కరించండని సిపిఎం ప్రచార బృందం ముందు వాపోయారు. గత వైసిపి పాలకులకు మొం`పెట్టినప్పటికీ వారు పట్టించుకోలేదని చెప్పారు. వీధిలైట్లు సరిగా వెలగట్లేదని గతంలో సిపిఎం చేసిన అభివృద్ధి తప్ప ఇంకెవరు మా కాలని గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విన్నవించారు. సిపిఎం ఇన్ని రోజుల తర్వాత పోటీ చేసింది కనుక కచ్చితంగా మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు హామీ ఇచ్చారని సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ ,ఆ వార్డు ఇన్‌ఛార్జి డికె. రామకృష్ణ అన్నారు.మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు ప్రధాన ఎజెండా గా పని చేస్తున్న పాణ్యం సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కల్లూరు పరిధిలో ఉండే ఈ కాలనీలు అభివద్ధికి నోచుకోలేదని సిపిఎం పార్టీ మాత్రమే ప్రజా సమస్యలు తిరుస్తుందని ప్రజలకు వివరించారు.. సిపిఎం ,కాంగ్రెస్, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిపిస్తే మౌలిక వసతులు కల్పిస్తాం: సిపిఎం

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ని గెలిపిస్తే మౌలిక వసతులు కల్పిస్తామని సిపిఎం నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని పాణ్యం నియోజకవర్గంలో ఉన్న 37 వ వార్డు ఆదిత్యనగర్‌లో సిపిఎం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. పాణ్యం నియోజకవర్గంలో విస్తరిస్తున్న కాలనీలలో ప్రజలు రోడ్లు డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు రోజు తాగేందుకు మంచినీళ్లు ఇవ్వాలని సిపిఎం నాయకుల దృష్టికి ఎచ్చారు. ఈ బృందంలో సిపిఎం నగర కార్యదర్శి టి. రాముడు, సి.గోవిందు, 37వ వార్డు మాజీ కార్పొరేటర్ ఎన్.అలివేలు, సిపిఎం నాయకులు కె .అరుణ, జయలక్ష్మి, ఎస్ సత్యం, ఎం.జమ్మన్న, డి.అబ్దుల్ దేశాయ్. అబ్దుల్లా, రహిమాన్ ,మూసా 37 వ వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో విస్తరిస్తున్న కాలనీలకు కనీసం రోడ్లు డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు తాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్, సిపిఐ పార్టీలు

బలపరుస్తున్న ఇండియా వేదిక అభ్యర్థి డి. గౌస్ దేశాయ్‌ను గెలిపిస్తే పాణ్యం నియోజకవర్గంలో విస్తరిస్తున్న కాలనీలకు అన్నిటికి మౌలిక వసతులు కల్పిస్తామని, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

సువిధ పోర్టల్ ద్వారా అనుమతులు తప్పనిసరి : డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

సువిధ పోర్టల్ యాప్ ద్వారా అభ్యర్థులకు అన్ని రకాల అనుమతులను జారీ చేస్తామని కర్నూలు పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థులు 18 మందితో ఆమె మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్ అయిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులందరూ కలిపి కర్నూలు పార్లమెంటు బరిలో 19 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చిన నియమాలను, సూచనలను వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయడంతో పాటు రానున్న రోజుల్లో ఏదైనా సమావేశాలు సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన

నిర్వహించుకోవాలనుకుంటే సంబంధిత షెడ్యూల్స్ కూడా వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియజేస్తా మన్నారు. ఎక్స్‌పెండీచర్‌కు సంబంధించిన నియమాలను చదువుకోవాలని, నియ మాలను జాగ్రత్తగా, బాధ్యతగా చూస కోవాల్సిన అవసరం ఉందన్నారు మే 9,10,11 వ తేదీలలో ఎలక్ట్రోల్ రోల్ వర్కింగ్ కాపీస్ తయారు చేస్తామని అందులో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన వారి పేర్లను మార్క్ చేస్మాన్నారు. పోలింగ్ బూత్‌లలో సంబంధిత ఏజెంట్ల పేర్లను త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని హాజరైన అభ్యర్థులకు

శ్రీ శ్రీ అంతరాత్మ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ గ్రంధాలయం శాఖ కార్యాలయంలో కమలా కళా నికేతన్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ అంతరాత్మ పుస్తకావిష్కరణ సభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన, కవి రచయిత సవ్వప్ప గారి ఈరన్న రచించిన పుస్తకం 'మహాకవి శ్రీశ్రీ అంతరాత్మ' ఈ పుస్తకాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాటంప్రకాష్, రిటైర్డ్ రెవెన్యూ అధికారి పద్మనాభ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేశారు. తెలుగు ఉపాధ్యాయులు హోసూరు వెంకటేష్ యాదవ్ పుస్తకాన్ని సమీక్షించారు. అతిథులుగా డాక్టర్‌లక్ష్మణస్వామి హాజరయ్యారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సాంప్రదాయ సాహిత్యాన్ని మలుపు తిప్పిన కవి శ్రీశ్రీ అన్నారు. తనసాహిత్యంలో కష్టజీవుల కన్నీళ్లను, ఈతి బాధలను,వారి బతుకులను, వ్యధలను చిత్రీకరించారు. సాహిత్యం సమాజ హితాన్ని కోరుకుంటుందన్నారు. అభ్యుదయ భావాలతో కవిత్వం రాసిన మహా కవి శ్రీశ్రీ అన్నారు. అలాంటివి మహాకవి శ్రీశ్రీని గురించి

సవ్వప్పగారి ఈరన్న రచించిన 'శ్రీశ్రీ అంతరాత్మ'పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

రాయడం వలన ఆయన ధన్యుడయ్యారన్నారు. ఇది సవ్వప్పగారి 70వ పుస్తకం అన్నారు. ఆయన 100 పుస్తకాలు రాసి మన జిల్లాకే వన్నె తెస్తారని ఆశిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమలో పురోహితులు మురళీకృష్ణ, రంగన్న, లైబ్రేరియన్ రాంకుమార్, మురళీ, విశ్వనాథ్ రెడ్డి, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

రెండు జిల్లాల్లో 'పాణ్యం'

మొదటి పేజీ తరువాయి.. ఈ సారి ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గం నుంచి 14 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. టిడిపి, వైసిపి, సిపిఎం మధ్య ప్రధాన పోటీ నెలకొననుంది. వైసిపి తరపున కాటసాని రాంభూపాల్ రెడ్డి, టిడిపి తరపున గౌరు చరితా రెడ్డి, సిపిఎం తరపున డి.గౌస్ దేశాయ్ పోటీలో ఉన్నారు. పాణ్యం నియోజకవర్గంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి 2019లో ఆరో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి తరపున పోటీ చేసిన గౌరుచరితారెడ్డి మీద 43,857 ఓట్ల మెజార్టీతో వైసిపి నుంచి కాటసాని గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున గౌరు చరితారెడ్డి, టిడిపి తరపున ఏరాసు ప్రతాప్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో నిలవగా కాటసాని మీద 11,647 ఓట్ల మెజార్టీతో గౌరు చరితారెడ్డి గెలిచారు. 2009 ఎన్నికల్లో కాటసాని విజయం సాధించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఓడిపోయారు. ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన విష్ణువర్ధనరెడ్డి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. సిపిఎం అభ్యర్థిగౌస్‌దేశాయి తొలిసారి పాణ్యం నుంచి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో త్రిముఖపోటీ నెలకొంది.

కోట్ల విజయభాస్కర్ రెడ్డి అక్కడి నుంచే...

1993లో ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కోసం కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కోట్ల గెలుపొందారు. కోట్ల రెండు సార్లు ఎమ్మిగనూరులో, ఒక సారి డోన్‌లో గెలిచారు. ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గంలో అయ్యపురెడ్డి రెండు సార్లు గెలిచారు. ఆయన మరో సారి నందికొట్కూరు, ఇంకో సారి మిడుతూరులో నెగ్గారు. పాణ్యంలో ఒక సారి కాంగ్రెస్ తరపున అయ్యపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక సారి ఎంపిగా గెలిచారు. ప్రతిపక్ష నేతగా, మంత్రిగా కూడా పని చేశారు. 1983లో పాణ్యంలో టిడిపి తరపున గెలిచిన చల్లా రామకృష్ణారెడ్డి, 1999, 2004లో కాంగ్రెస్ తరపున కోయిలకుంట్లలో గెలుపొందారు.

విద్యార్థి నాయకుడి నుంచి ఉద్యమాల్లోకి..

పాణ్యం నియోజకవర్గ అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ విద్యార్థి నాయకుడి నుంచి ఉద్యమాల్లోకి వచ్చారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా సిపిఎం కార్యదర్శిగా ఉన్నారు. డి.గౌస్ దేశాయ్ కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం, కల్లుకుంటలో మధ్యతరగతి రైతు కుటుంబంలో డి. ఖాదర్ దేశాయ్, జైనబ్బిల దంపతులకు 1969 జూన్ 1 జన్మించారు. ఇంటర్‌మీడియట్ చదువుతున్నపుడే 1986లో విద్యార్థి సంఘం (ఎస్ఎఫ్ఐ)లో చేరి బిఈడి పూర్తయ్యే వరకు విద్యార్థి ఉద్యమంలో పని చేశారు. 1988లోనే సిపిఎం పార్టీ సభ్యత్వం పొందారు. ఆదోని ఆర్ట్స్ కాలేజిలో హాస్టల్ విద్యార్థుల సమస్యలపై, అధిక ఫీజులకు వ్యతిరేకంగా అనే ఉద్యమాలలో పాల్గొని నాయకత్వం వహించారు. 1993లోనే స్వంత గ్రామంలో యువజన సంఘం పెట్టి అక్కడ సిపిఎం పార్టీకి పునాదులు వేశారు. ఆ గ్రామంలో సిపియం సర్పంచిగా గెలిచేలా కృషి చేశారు. 1995లో కర్నూలు నగరంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శిగా, 1998 నుండి 2001 వరకు జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. 2002 నుండి సిఐటియు కర్నూలు నగర కార్యదర్శిగా, 2005 నుండి 2010 వరకు సిఐటియు జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. 2010 నుండి 2017 వరకు పార్టీ కర్నూలు నగర కార్యదర్శిగా, 2018 నుండి 2022 సిఐటియు జిల్లా కార్యదర్శిగా ప్రస్తుతం సిపిఎం జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నారు. 1989లో నిరుద్యోగ సమస్యపై కర్నూలు జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రకు నాయకత్వం వహించి పాల్గొన్నారు.

విద్యుత్ పోరాటంలోను, ఇళ్ళస్థలాలు, భూమిలేని నిరుపేదలకు భూమి ఇవ్వాలని కోరుతూ 2005లో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో జరిగిన నిరవధిక దీక్షలో కర్నూలు జిల్లా నుండి 6 రోజుల పాటు నిరవదిక దీక్షలో పాల్గొని కోనేరు రంగారావు కమిటీ ఏర్పాటుకు కృషి చేశారు. 2010లో కర్నూలు నగరంలో ఇళ్ళ స్థలాల సమస్యపై 6 రోజుల పాటు నిరవధిక దీక్షల్లో పాల్గొని ప్రభుత్వం నుండి రాత పూర్వక హామీ వచ్చేలా కృషి చేశారు. అలాగే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, కర్నూలు జిల్లా సమగ్రాబివృద్ధి కోసం 10 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ 2018లో ఒకసారి, 2023లో మరోసారి పాదయాత్ర చేసి ప్రభుత్వపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఆర్‌టిసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పాల్గొనడంవల్ల 13 రోజుల పాటు కడప సెంట్రల్ జైలుకు కూడా వెళ్ళారు. కర్నూలు నగరంలో ప్రజా సమస్యలపై చేస్తున్న ఉద్యమాల కారణంగా అనేక కేసులు మోప పడ్డాయి. ప్రజల పక్షాన పోరాటం చేసే సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌కి కాంగ్రెస్, సిపిఐ, ప్రజా సంఘాలు మద్దతుతో నిర్వహించే ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.

మత విద్వేషాలు రెచ్చగొట్టే

బిజెపి దాని అనుకూల పార్టీలను ఓడించాలి

మొదటి పేజీ తరువాయి.. దానికి అండగా ఉన్న వైసిపిని కూటమిగా ఉన్న టిడిపి, బిజెపి, జనసేన కూటమిని ఓడించి ఇండియా ఫోరమ్‌ను గెలిపించాలని సిపిఎం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా సిపిఎంగా పాణ్యం నియోజకవర్గంలో కార్మిక నాయకుడు గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని కోరారు. 2014లో ఒక బ్యారల్ ధర 140 డాలర్లు ఉన్నప్పుడు డీజిల్ 55,పెట్రోల్ రూ.60 ఉండేది లాక్‌డౌన్ సమయంలో బ్యారల్‌ధర రూ.20ఉన్న, నేడు రూ.80 ఉన్న ధర తగ్గించకుండా రూ.21లక్షల కోట్లు అదనంగా ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇస్తే పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వచ్చి ప్రజల కొనుగోలు శక్తి పెరిగేదన్నారు. అలాచేయకుండా ప్రజల మధ్యన హిందూ,ముస్లిము అని మత విద్వేషం సృష్టించి,చర్చిలను ధ్వంసం చేస్తూ, మహిళలను నగ్నంగా ఊరేగించి పైశాచిక తత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. లేబర్ కోడ్ పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తూ, రైతులను నష్టపరచే చట్టాలను తెస్తు,దేశాన్ని మతప్రాదికన విభజించాలని ప్రయత్నిస్తున్న బిజెపిని ఓడించాలన్నారు. సిపిఎం ప్రజా పునాది పెంచుకోవాలని పాణ్యం నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు తెచ్చుకోవలన్నారు. గెలుపు ఓటములు ప్రజలు నిర్ణయిస్తారని,ఇక 10 రోజులు కష్టపడాలని, లారీ కార్మికులకు, డ్రైవర్స్ కం ఓనర్స్‌కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ కం ఓనర్స్ నాయకులు జి. శ్రీనివాసులు, నెరవాడ, పర్ల, గోకులపాడు, పందిపాడు, కల్లూరు, శరీన్ నగర్, ముజఫర్ నగర్, గణేష్ నగర్ తదితర కాలనీల నాయకులు పాల్గొన్నారు.

భరోసా లేని బతుకులు

మొదటి పేజీ తరువాయి..నుండి రూ.300 వరకు కూలీ వుంటుంది. వీరిలో ఏ కార్మికుడికి ఎటువంటి ప్రమాదం జరిగినా బీమా ఉండదు.

బేతంచర్ల నాపరాతి గని కార్మికులు

బేతంచర్లలో 26 నాపరాతి గనులున్నాయి. మూడు రకాల కార్మికులున్నారు. గనుల్లో పని చేసే కార్మికులు, లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులు, బండలను పాలీష్ చేసే కార్మికులు. పాలీష్‌బండలను కట్టింగ్ చేసేందుకు రూ.200 ఇస్తారు. మహిళా కార్మికులు లోడింగ్‌లో పాల్గొంటే రూ. 120 రూపాయలిస్తారు. బేతంచర్లలో 600 బండల పాలీషింగ్ ఫ్యాక్టరీలున్నాయి. గనుల మీద ఫ్యాక్టరీల మీద బతికే కార్మికులకు క్రమేపి జీవనాధారం లేక వలసకెళ్లిన పరిస్థితి కనిపిస్తుంది. గని కార్మకులకు సొంత ఇళ్ళు కూడాలేవు. అద్దె ఇళ్ళల్లోనే ఎక్కువగా నివాసం వుంటున్నారు. గనుల్లోను ప్రమాదాలు జరిగితే వైద్య సదుపాయం లేదు. ఈ నాపరాతి గనుల్లో సుమారుగా అన్ని రకాల కార్మికులు కలుపుకొని పది నుండి 15 వేల మంది ఉంటారు. లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులకు ఎక్కువగా ప్రమాదాలు అధికంగా జరుగు తుంటాయి. ఇక్కడ పనిచేసే కార్మికులకు కనీసం గుర్తింపు కార్డులు కూడా లేవు.

కర్నూలు ఆటో కార్మికులు

వీరిలో చదువులేని ఆటో కార్మికులు, చదువకున్న ఆటో కార్మికులు, సాధారణ ఆటో కార్మికులుగా మూడు రకాలుగా ఉన్నారు. చదువులేని ఆటో కార్మికులు సొంత ఆటోలు కూడా లేక రోజుకు రూ.200 అద్దె చెల్లించి ఆటోలు బాడుగకు తీసుకుని జీవనం చేసే ఆటో కార్మికులు. వీరు ఎక్కువగా నిరక్ష్యరాస్యులు. ఉద్యోగాలు రాక నిరుద్యోగ సమస్యతో ఆటో కార్మికులుగా మారినవారు కూడా ఉన్నారు. ఈ వర్గంలో బి.టెక్, ఎంటెక్ తో పాటు ఎన్నో ప్రొఫెషనల్ డిగ్రీలు చదివినవారున్నారు. చదివినా ఎటువంటి అవకాశాలు లేనివారున్నారు. అనేక పోటీ పరీక్షలకు పగలు కోచింగ్‌ల చుట్టూ రాత్రి బతుకుకోసం ఫీజుల కోసం ఆటోలు నడిపే వారున్నారు. కర్నూలు నగర వాసులకంటే వేరే ప్రాంతాల నుండి వచ్చిన వారే అధికం. వీరి సంపాదన అన్నీ పోను రోజుకు రూ.500 నుండి రూ.600. సాధారణ ఆటోకార్మికులు ఆటోనే కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా వుంటుంది. వీరిలో సొంత ఆటోలున్నవారు. బాడుగ ఆటోలున్నవారు ఉన్నారు. చిన్న ఆటో రూ.200 బాడుగ, పెద్ద ఆటోకు రూ.600 బాడుగ. టాటా ఏస్ రూ.800 బాడుగకు లభిస్తాయి. వీరు కార్మకసంఘాల్లో సభ్యులుగా ఉన్నవారు ఆధికంగా ఉన్నారు. వీరు ప్రమాదానికి గురైనప్పుడు, పోలీసు కేసుల సందర్భాలలో కార్మిక సంఘాల మధ్యవర్తిత్వంతో సమస్యలను పరిష్కరించుకుంటూరు. నగరంలో ఆటోలసంఖ్య గణనీయంగా రోజు రోజుకు పెరగడం మూలంగా డిమాండ్ తగ్గంది. లింక్ రూ.20 కొనసాగుతుండగా కొంత మంది లింక్‌తో ప్రమేయం లేకుండా ఆటోలను నడుపుతూ ఎంతో కొంత ఆదాయం సరే నన్న చందాగా ఆటోలు నడుపుతున్నారు. ప్రమాద బీమా సౌకర్యం లాంటివి వీరికి లేవు. వీరిలో గుర్తింపు కార్డులు లేని వారు చాలా మంది వున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి స్థిర పడ్డవారు, పంటలు పండక, గ్రామాల్లో వ్యవసాయ పనుల్లేక నగరానికొచ్చి ఆటో కార్మికులైన వారున్నారు. వీరిలో అధికంగా పది లేదా అంతకంటే లోపు తరగతి చదువుకున్నవారు అధికంగా ఉన్నారు. 90శాతం మందికి సొంత ఇళ్ళు లేవు. అద్దె ఇళ్ళలోనే నివాసం.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ఆర్థర్

ప్రజాశక్తి - పాములపాడు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరుగుతుందని, ప్రత్యేక హోదా వస్తుందని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని నందికొట్కూరు అభ్యర్థి ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ప్రజలను కోరారు. మంగళవారం పాములపాడు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. కావున ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముడియాల రమణారెడ్డి, షేక్షావలి, రాజన్న, శ్రీనివాసులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

30 మంది కాంగ్రెస్ లోకి చేరిక : ఎర్ర గూడూరు గ్రామానికి చెందిన 30 మంది వైసీపీ పార్టీ నుండి నాయకులు రాజన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఎర్ర గూడూరు గ్రామస్తులు

అదనపు బ్యాలెట్ యూనిట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో భాగంగా నోటాతో కలిపి అభ్యర్థుల సంఖ్య 17 నుంచి 32 లోపు ఉంటే రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో పోలింగ్ నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు విషయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత నంద్యాల పార్లమెంటు-31, నందికొట్కూరు అసెంబ్లీ-18, బనగానపల్లి-28, ఆళ్లగడ్డ-18, శ్రీశైలం-18, నంద్యాల-28, డోన్-16 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా బ్యాలెట్ యూనిట్‌లో నోటాతో కలిపి అభ్యర్థుల సంఖ్య 17కు మించితే అదనపు బ్యాలెట్ యూనిట్ వినియోగించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థులు లెక్కకు మించి ఉండటంతో అదనపు బ్యాలెట్ యూనిట్లను అమర్చి పోలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితి వుందన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో ఉన్న స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి నిలువ ఉన్న 245 బ్యాలెట్ యూనిట్లను డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి తరలించే ప్రక్రియలో పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరో 3,325 బ్యాలెట్ యూనిట్ల బెంగళూరు నుండి తెప్పిస్తున్నామని వాటిని బెల్ ఇంజనీర్లతో ఎఫ్ఎల్‌సి చేయించి సంబంధిత నియోజకవర్గాలకు చేరవేస్తామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో డిఆర్ఓ ఎ.పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, టిడిపి ప్రతినిధులు శివరామ్ కృష్ణ, ప్రసాద్ రెడ్డి, బిజెపి నాగ శివ సాయి సందీప్, సిపిఐ(ఎం) పార్టీ పూల నరసింహులు, బీఎస్పీ కుట్టు శ్రీనివాసులు, ఎస్డిపిఐ ఎస్ఎం హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో అత్యాధునిక వైద్య పరికరాలు

- ప్రారంభించిన కర్నూలు కలెక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సూచించారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో డెక్సా స్కాన్‌మెషీన్, పునరుద్ధరించిన ఎఎంసి వార్డు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన ఎండోస్కోపీలు, అల్ట్రా సౌండ్ పరికరాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాల హెచ్ఒడిలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. వీటని పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలన్నారు. వైద్యులు కూడా ఈ అత్యాధునిక వైద్య పరికరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని హెచ్ఒడిలకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా రాష్ట్రంలోనే తొలి డెక్సా స్కాన్ యంత్రాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని,దీని ద్వారా బోన్ మినరల్ డెన్సిటీ క్యాల్షియం, టోటల్ బాడీ ఫాట్ పర్సంటేజ్ లాంటివి కాలిక్యులేషన్, పోస్ట్ మెనోపాసల్ విమెన్లకు , చాలామంది ఆర్థోపెడిక్స్ పేషెంట్స్ కు, ఎండోక్రైనాలజీ పేషెంట్స్ క్యాల్షియం లెవెల్స్ కనుక్కోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎఎంసి వార్డులో 13 ఎయిర్ కండిషనర్లు, నూతన కర్టెన్లు, మూడు వెంటిలేటర్లు, ఆరు సెక్షన్ ఆపరేటర్స్ మిషన్లతో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా ప్రాణాపాయ పరిస్థితిలో పాముకాటుకు గురైన వారు, పురుగుమందు తాగిన వారు , వివిధ మెడికల్ కండిషన్స్‌తో అడ్మిట్ అయి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వెంటిలేటర్ మీద సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఒక గ్యాస్ట్రోస్కోపు, కొలనాస్కోపు, ఇఆర్ సి స్కోపు , రెండు స్కానింగ్ మిషన్లు కూడా గ్యాస్ట్రిక్ , నెఫ్రాలజీ డిపార్ట్మెంట్ లలో ఏర్పాటు చేశామని కలెక్టర్ కు వివరించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరన్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ హేమనలిని, ఆర్ఎంఒ డాక్టర్ వెంకట రమణ, హెచ్ఒడిలు వైద్యులు శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, రాధారాణి, సీతారామయ్య, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ శివ బాల నాగరాజన్, డాక్టర్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో డాక్టర్ సతీష్

వృద్ధురాలితో మాట్లాడుతున్న డాక్టర్ సతీష్

ప్రజాశక్తి-గూడూరు

మే 13న నిర్వహించే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీగా డివై రామయ్య గెలిపించాలని వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు మండలం జూలకల్లు, పోనకల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌కు వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి మానిఫెస్ట్ ద్వారా పేద ప్రజలకు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ మరింతగా మంచి జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంతో కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిందని అన్నారు.. గతంలో టిడిపి హయంలో పథకాలు అందాలంటే మధ్యవర్తులకు లంచాలు ఇచ్చేవారని, ఇప్పుడు అలాంటివి లేకుండా ఇంటికే నేరుగా పథకాలు అందించిన ఘనత జగన్‌దని అన్నారు.. కోడుమూరు నియోజకవర్గం జగన్ అన్న నాయకత్వంలో మరింతగా అభివద్ధి చేస్తామని తెలిపారు. అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఎవరికైనా ఆసుపత్రి విషయంలో సలహాలు సూచనలు అవసరమైతే అర్ధరాత్రి అయినా ఫోన్ చేయవచ్చని ప్రతి పేదవాడి గడపకు తానే డాక్టర్‌ను అవుతానని అన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో పేదలకు అందరికీ వైద్యం, విద్య అందేలా చూస్తామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఉద్యోగకల్పనకు కృషి చేస్తానన్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు

44వ వార్డులో ఇంటింటికి ఇంతియాజ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : ఇంటింటికి ఇంతియాజ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కర్నూలు నగరంలోని 44వ వార్డు సీతారామ్‌నగర్ ప్రాంతంలో కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్, కర్నూలు పర్లమెంట్ వైసిపి అభ్యర్థి బివై. రామయ్య, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎఎస్‌వి మోహన్ రెడ్డి, కర్నూలు జిల్లా వైసిపి అధ్యక్షులు సత్యనారాయణమ్మ, వైసిపి కార్పొరేటర్లు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ప్రజా నాయకులను అనునిత్యం ప్రజలతో ఉండేలాగా వారి సమస్యలను త్వరగా పరిష్కరింపచేసేలా చేసిన పాలనకు మరలా ఓటు వేసి వేయించి గెలిపించికుందామని కోరారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా : వీరభద్ర

ప్రజాశక్తి - చిప్పగిరి

ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అని అభివృద్ధి ఏమిటో మీ కల్లారా మీరే చూస్తారని ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ చిప్పగిరి మండల ప్రజలను కోరారు. మంగళ వారం చిప్పగిరి మండల క్లస్టర్ మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చిప్పగిరి, బంటున హాల్, కుందన గుర్తి, బిల్లోన, తిమ్మాపురం, నేమకల్లు, నగర డోన, రామదుర్గం గ్రామాలలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఆయన రాక సందర్భంగా మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ రజిని సర్పంచులు సురేష్, పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు తిమ్మయ్య, పాముల సన్నప్ప, మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రవి యాదవ్, సంఘాల భాస్కర్, బిజెపి మండల అధ్యక్షులు పరంధామయ్య, మిరపకాయల చంద్ర, నాగరాజు, నరసింహులు, జనార్ధన్ స్వామి, బోగేష్, నాగిరెడ్డి, వన్నాల ఆంజనేయులు, అంపయ్య, కరి గోవిందు, చంద్ర పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న వీరభద్ర గౌడ్

వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక : చిప్పగిరి మండలం వైసిపి యూత్ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ పోతురాజు రాముడు తమ్ముడు పురుషోత్తం, పలు గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు వైసిపి వీడి టిడిపిలో చేరాయి. వారికి వీరభద్ర గౌడ్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పోతురాజు రాముడు వీరభద్ర గౌడ్‌ను ఘనంగా పూలమాల సేలవతో సన్మానించారు.

'సూపర్ సిక్స్'కు బాబు సమాధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సూపర్ సిక్స్ పథకాలకు చంద్రబాబు నాయుడు సమాధి కట్టారని, బిజెపి, జనసేన ఒత్తిడితో మంగళం పాడారని వైసిపి ఎమ్మెల్యే, నంద్యాల అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. కొత్తగా ప్రజా మ్యానిఫెస్టో పేరుతో జనాన్ని మోసం చేసే ఎత్తుగడని చంద్రబాబు వేస్తున్నారని విమర్శించారు. మంగళవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 42వ వార్డులో కౌన్సిలర్ శిరీష, వార్డు ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు మరింత మంచి చేకూరే విధంగా ప్రవేశపెట్టారని, వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో చూసి టిడిపి నాయకులకు భయం మొదలైందని, అందుకే సూపర్ సిక్స్ పథకాలు మార్చేసే పనిలో ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే మడమ తిప్పడని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే ఆయన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చుమ్మా నాగన్న, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, కుమ్మరి రాముడు, తిరుపాలు, కోటి, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

అభివృద్ధి చేశాం.. ఆదరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వైసిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, అభివృద్ధి చేశాం ఆదరించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం ఉయ్యాలవాడ మండలంలో సర్వాయి పల్లె, పెద్దయమ్మనూరు, ఆర్.జంబులదిన్నె , బోడెమ్మనూరు, ఒంటెద్దుపల్లె, కాకరవాడ, కొత్తపల్లి, గోవింద పల్లె, పుచ్చకాయలపల్లె, తుడుములదిన్నే, అల్లూరు గ్రామాలలో ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గంగుల రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి.. సంక్షేమం మన రాష్ట్రంలో జరిగిందని పేద వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరోసారి మమ్ములను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల నాయకులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, గోపవరం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

కుప్పం కన్నా మిన్నగా డోన్ అభివృద్ధి

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - ప్యాపిలి

టిడిపి అధినేత చంద్రబాబు నియోజకవర్గం కుప్పం కన్నా డోన్ మూడింతల అభివృద్ధి సాధించిందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపికి మంచి చెబితే వినపడదని, అభివృద్ధి చేస్తే కనపడదని విమర్శించారు. సోమవారం డోన్ పాతబస్టాండ్ సర్కిల్ లో సభ నిర్వహించుకున్న చంద్రబాబు ఒక్కసారి గాంధీ బొమ్మ నుంచి మొదలుపెట్టి గిర్రున తిరిగి చూస్తే అభివృద్ధి కళ్లకు కట్టేదన్నారు. మంగళవారం డోన్ మండలంలోని యు.కొత్తపల్లి, సీసంగుంతల, ఉంగరాని గుండ్ల గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలన్నీ నీటి మూటలన్నారు. ఆశ పెట్టిన నాయకుడు ఆచరణలో చూపుతాడా లేదా అని కూడా ప్రజలు ఆలోచించాలన్నారు. గ్యాస్ సబ్సిడీ, మహాలక్ష్మి పథకాల పేరుతో 2014లో మహిళలను దారుణంగా మోసం చేశారన్నారు. విద్యార్థులకు బస్ పాస్ రాయితీలివ్వడాన్ని సైతం చంద్రబాబు 'తన మనసులో మాట' పుస్తకంలో వ్యతిరేకించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ప్రశ్నిస్తారనే భయం లేకుండా ఆచరణ సాధ్యం కాని హామీలివ్వడం దేశంలోనే ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఎక్కడా సీటు ఇవ్వమని ఖరాఖండిగా చెప్తే, చివర్లో ఏదీ దొరక్క డోన్‌కు వచ్చిన వారు కూడా విమర్శించడం హాస్యాస్పదమన్నారు. 40 ఏళ్ల కాలంలో రైల్వే కేంద్ర మంత్రిగా పదవులు చేపట్టి డోన్‌కు ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. చెప్పింది చెప్పినట్లు అమ్మఒడి, చేయూత, ఆసరా, రైతు రుణమాఫీ, డ్వాక్రా వడ్డీ మాఫీ అమలు చేసింది సీఎం జగన్ కాదా అన్నారు. సిఎం జగన్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో ఐదేళ్లకు రూ.1,20,000 వైఎస్ఆర్ చేయూత, పింఛన్ రూ.3500, రైతులకు రాబోయే ఐదేళ్లలో రూ.80 వేల భరోసాను ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఘర్షణలే లేని డోన్‌గా గత పదేళ్లలో ఊహించని విధంగా శాంతిభద్రతలు అమలు చేస్తున్నామన్నారు. వచ్చిన 15 రోజుల్లోనే రౌడీయిజం మొదలు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో అంతులేని వాత్సల్యంతో నంద్యాల ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డికి, డోన్ ఎమ్మెల్యేగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

డోన్‌లో వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు : డోన్ పట్టణంలోని సుందర్ సింగ్ కాలనీ నుంచి 50 కుటుంబాలు, యు.కొత్తపల్లి గ్రామ నాయకుల సమక్షంలో 100 కుటుంబాలు, డోన్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇంద్రంపల్లె నుంచి షేక్ షావలి సమక్షంలో మంత్రి బుగ్గన నాయకత్వంలో 10 కుటుంబాలు, మల్లెంపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు సమక్షంలో టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రాజశేఖర్, నాగభూషన్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరు : బుడ్డా

ఈర్నపాడు గ్రామంలో రోడ్ షో నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని, శ్రీశైలం నియోజకవర్గంలో తన విజయాన్ని ఎవరూ ఆపలేరని శ్రీశైలం టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎనిమిది గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామాపురంలో మొదలుపెట్టిన రోడ్ షో జిసి పాలెం సింగవరం సోమయాజుల పల్లె ఈర్నపాడు కడమల కాలువ వెంగల్ రెడ్డి పేట బి కోడూరు గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి ఎంపీ బైరెడ్డి శబరిని, శ్రీశైలం ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు

సోమయాజుల పల్లె గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత : ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమయాజుల పల్లె గ్రామంలో ప్రచార రథం పైనుంచి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి వైసిపి నవరత్నాల గురించి ఎవరికైనా తెలిసింటే చెప్పాలని అడిగారు. సమీపంలో ఉన్న గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఎల్ చక్రపాణి, ఎంపిటిసి రామయ్య, తిరుపతయ్య, శీనులు తాము చెబుతామన్నారు. వారి వద్దకే వెళ్లిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. అనంతరం పోలీసులు, గ్రామానికి చెందిన నాయకులు పెద్దలు సర్ది చెప్పడంతో ఘర్షణ సద్దుమణిగింది. కార్యక్రమంలో రామాపురం సుబ్బలక్ష్మయ్య, జెసి పాలెం కంచర్ల చిన్న లింగారెడ్డి, మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, సింగవరం మల్లికార్జున రామసుబ్బయ్య, ఈర్నపాడు పిట్టం రామకృష్ణారెడ్డి, సిద్ధం ప్రతాపరెడ్డి, సోమల వీరనారాయణరెడ్డి, మదన భూపాల్, మద్దిగారి బలరాముడు, సుబ్బలక్ష్మి, వెంగళరెడ్డి పేట తోట శివయ్య, వెంకటాపురం శ్రీనివాసులు, బి కోడూరు డాక్టర్ భరద్వాజ శర్మ, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసానికి న్యాయవాదుల మద్దతు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బనగానపల్లె న్యాయవాదులు వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మంగళవారం సంపూర్ణ మద్దతు తెలిపారు.సీనియర్ న్యాయవాది, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన న్యాయవాదులు ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రసాద్, రఘురామి రెడ్డి, శ్రీనివాస మూర్తి, ఇర్ఫాన్ అబ్బాస్ ,వెంకటేశం, ప్రకాష్ రెడ్డి, అల్లాఉద్దీన్, ముజఫర్ హుసేన్, శ్రీనివాసులు, రాజా కుల్లాయ్, విక్రమ్, ముజాహిద్ హుసేన్, మహమ్మద్ రఫీ, సయ్యద్ అబ్బాస్ హుసేన్, పల్లెబాబు, షేక్షవలి, ఎసబు, సయ్యద్ అబ్బాస్ హుసేన్, డాక్టర్ మహమ్మద్ హుసేన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ మద్దతు : పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పాస్టర్స్ బనగానపల్లె వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డికి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షుడు శ్రీనివాసులు, నియోజకవర్గ అధ్యక్షుడు సుబ్బరాయుడు, మండల ప్రెసిడెంట్ ఏలియా, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోజ్, పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి మద్దతు పలుకుతున్న న్యాయవాదులు

అవకాశమిస్తే నిజమైన అభివృద్ధి చూపిస్తా

- కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

టిడిపిని గెలిపించి డోన్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని పట్టణం, గ్రామాల్లో నిజమైన అభివద్ధి ఏంటో చేసి చూపిస్తానని టిడిపి డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం బేతంచర్ల మండలంలోని బుగ్గాని పల్లి, బుగ్గాలపల్లి తండా గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. షేక్షావలి చౌదరి, సుధాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ జాకిరుల్ల బెగ్, మోహన్ గౌడ్, శ్రీనివాసులు, ఎం రమేష్, సుధాకర్, రాముడు నాయక్, సోమల నాయక్, వంశీ, సుమంత్, విజయ శంకర్ గౌడ్, మద్దిలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

భారీ పూలమాలతో సత్కరిస్తున్న నాయకులు

తాగు, సాగు నీటికి ప్రాధాన్యత ఇస్తాం

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తాగునీరు, సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి ఎన్. రాఘవేంద్ర రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని సింగరాజన హల్లిచ విద్యానగర్‌చ మాలపల్లి, సౌలహల్లి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పదిహేనేళ్ళ పాలనలో గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించలేక పోయారని విమర్శించారు. తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజా సేవ చేసింది శూన్యం అన్నారు. ఎంపి అభ్యర్థిగా పంచలింగాల నాగరాజును, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ చావిడి వెంకటేష్, నాయకులు గువ్వల భీమయ్య మహిళా నాయకురాలు లక్ష్మీ, అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాఘవేంద్ర రెడ్డి

పార్థసారధి నోటికొచ్చినట్టు మాట్లాడడం సరికాదు

మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఖబర్దార్ పార్థసారథిని,వైసీపీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని ఇంద్రనగర్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటామి అభ్యర్థి పార్థసారథి పగటి వేషగాడని, రాబోయే రోజుల్లో రోజుల్లో ఆదోని ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసిపి యువ నాయకులు జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైనా సరే కబ్జా చేసినట్టు నిరూపిస్తే రాజకీయాలకు దూరంగా ఉంటానని సవాల్ విసిరారు. వైసిపి ప్రభుత్వంతో కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిందని అన్నారు. గతంలో టిడిపి హయంలో పథకాలు అందాలంటే మధ్యవర్తులకు లంచాలు ఇచ్చేవారని కానీ ఇప్పుడు అలాంటివి లేకుండా ఇంటికే నేరుగా పథకాలు అందించిన ఘనత జగన్దిని అన్నారు. ఆదోని పట్టణంలో మెడికల్ కాలేజ్,బైపాస్ తదితర అభివృద్ధి కార్యక్రమంలో సాయి ప్రసాద్ రెడ్డి నిమగ్నమై పూర్తి విశ్వాసంతో ప్రజలకు ఇచ్చిన హామీలు చేసిన ఘనత ఒక్క ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి సాయి ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌కు, ఆ గ్రామ సర్పంచ్ రామకృష్ణారెడ్డి,ప్రతాప్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పెద్ద ఎత్తున బాణ సంచులు పేలుస్తూ దేవాలయాల్లో, మసీదుల్లో,చర్చిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా అవకాశమిస్తే సమస్యలు పరిష్కరిస్తా

కాంగ్రెస్ ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

స్థానికుడైన తనకే ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోనే నెట్టేకల్, సాంబగల్, చిన్న పెండేకల్, పెద్ద పెండేకల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం ఎమ్మెల్యేగా మీనాక్షి నాయుడు, సాయి ప్రసాద్ రెడ్డి దశాబ్ద కాలంగా ఉన్నా అభివృద్ధి చేయలేదన్నారు. ఇరువురి పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. మూడో వ్యక్తి రావాలని ప్రజలు ఎన్నికల ముందు ఎదురు చూశారన్నారు. ఆ వ్యక్తి తానేనని ఆదరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి మరో ఎస్ ఎస్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణము సాగునీటి సదుపాయం కోసం ఎత్తిపోతల స్కీము మంజూరయ్యేలా చూస్తామని, ప్రతి ఊరిలో ఉన్న చెరువులను నీటితో నింపి ఆరుతడి పంటలు సాగు అయ్యేలా చూస్తానన్నారు. ఎంపీ అభ్యర్థి రామ్ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు కల్లుబావిరాజు, బసాపురం గోపాల్, తిక్కప్ప, అయ్యప్ప, కుమారస్వామి, కాంగ్రెస్ నాయకుడు సాయినాథ్ దేవి శెట్టి, వీరేష్ హనుమంతు ఉన్నారు.

జగన్‌తోనే సంక్షేమం : బుట్టా రేణుక

వైసీపీలో చేరిన మాజీ కౌన్సిల్ హరి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతు ందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గువ్వలదొడ్డి, పెసలదిన్నె, గార్లదిన్నె, గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలలో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక మాట్లాడుతూ తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే రోడ్లు, డ్రైనేజీలు,వాటర్ సమస్య తీర్చి ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి అయిన బివై రామయ్యకు రెండు ఓట్లు గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో రాష్ట్ర వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్, మండల అధ్యక్షులు బిఆర్ బసిరెడ్డి, సోగునూరు భీమిరెడ్డి, ఎంపీపీ కేశన్న, ఆయా గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వేసిపిలోకి భారీగా చేరికలు

24వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ హరి ప్రసాద్ రెడ్డి తదితరులు, 4, 17, 33వ వార్డుల నుండి 300 మంది టిడిపిని వీడి వైసిపిలో చేరారు. బి.ఆర్ బసిరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామ నుండ పలువురు టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం పిల్లిగుండ్ల గ్రామ టిడిపి నాయకులు సుమారు 150 వైసిపిలో చేరారు. కనకవీడు పేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నందవరం మండలం కనకవీడు పేట టిడిపి సర్పంచ్ అనుచరులు గౌడ్స్ కుటుంబాలు తదితరులు సుమారు 80 మంది వైసిపిలో చేరారు. వీరందరికి బుట్టా రేణుక వైసిపి కండువా కప్పి ఆహ్వానించారు. వైఎస్ఆర్సిపి నాయకులు డీలర్ ఈరన్న,ఎం రామిరెడ్డి, కన్వీనర్ హనుమంతు, కోసిగి ఈరన్న, మల్లన్న,ఎం నరేష్ రెడ్డి,ఎమ్ వీరారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయ నాగేశ్వర రెడ్డి

టిడిపితోనే అభివృద్ధి : బివి

ప్రజాశక్తి - గోనెగండ్ల

రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉండడం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బివి జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం గోనెగండ్ల మండల పరిధిలోని ఎర్రబాడు, ఒంటెడు దిన్నె, పిల్లిగుండ్ల, నెరుడుప్పల గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో సంక్షేమ పథకాల పేరుతో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టోతో ప్రజలను మాయ చేయడం తప్పిస్తే దానిద్వారా సామాన్యులకు రైతాంగానికి ఒరిగేదేమీ లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటమి తప్పదని ధీమా వ్యక్తం చేశారు. వచ్చేనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని ఆదరించి ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా కురువ నాగరాజును గెలిపించాలని కోరారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రంలో అసలైన అభివృద్ధి ఏంటో చూపిస్తామని అన్నారు. టిడిపి కన్వీనర్ నజీర్ సాహెబ్, నాగన్న, రామాంజనేయులు, కృష్ణ, జైపాల్, తిప్పారెడ్డి, నాగప్ప, ఉల్లిగడ్డ రాముడు, పెద్దయ్య, రమేష్, ఆచారి ఎర్రబాడు శ్రీను, మౌల తిరుపతయ్య నాయుడు, ఎన్వి రామాంజనేయులు బేతాళ బడేసాహెబ్, రంగస్వామి నాయుడు, రాంపురం రఫీ పాల్గొన్నారు.

అరసం ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి

ఎమ్మెల్యే శిల్పా సతీమణి భాగ్యలక్ష్మమ్మతో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు ఎంఏ. రషీద్

శిల్పాని గెలిపించుకోవడమే లక్ష్యం : చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూరు : శ్రీశైలం వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ వార్డులలో వైసీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి సతీమణి భాగ్యలక్ష్మితో కలిసి వారు ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగించారు. వారు మాట్లాడుతూ వైసిపిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, వార్డు కౌన్సిలర్లు పాణ్యం పార్వతి, వైసిపి నాయకులు అహమ్మద్, రసూల్, మోమిన్, మునీర్ బాష, కుదుస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్ పథకాలతోనే సంక్షేమం'

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : సూపర్ సిక్స్ పథకాలతోనే ఆంధ్రప్రదేశ్‌లో అసలైన సంక్షేమం బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి కోడలు క్షీరా రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తోళ్లమడుగు గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో ఆమె పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోనను వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బిసి జనార్దన్ రెడ్డిని, ఎంపీగా బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

శ్రీశైల క్షేత్రంలో ఎన్నికల ప్రచారం నిషేధం : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు : శ్రీశైలం పుణ్యక్షేత్రంలో దేవదాయ చట్టాలకు విరుద్ధముగా వివిధ రాజకీయ నాయకుల ఎన్నికల ప్రచారం చేయడం నిషేధించినట్లు శ్రీశైలం దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి డి.పెద్దిరాజు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేవదాయ చట్టాలకు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం శ్రీశైల క్షేత్ర పరిధిలో ఎవరైనా నివాసితులు, బయట వ్యక్తులు క్షేత్ర పురవీధులలో, వసతి భవనముల వద్ద, దుకాణ సముదాయముల వద్ద, ప్రైవేటు సత్రంల వద్ద రాజకీయ పార్టీల కండువాలు, టోపీలు పెట్టుకొని ఎన్నికల ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు దేవస్థానంలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సిబ్బంది రాజకీయ నాయకులను కలుసుకొనుటగానీ, ఫోటోలు తీసుకొనడం గానీ చేయరాదన్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రములో దీనికి భిన్నంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని బినారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటకృష్ణపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్టు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన వెంకట రాముడుని పేరూరు గ్రామంలో వరి కోత మిషన్‌కు సంబంధించిన డబ్బులు వసూలు చేసుకోవడానికి వెళ్లాడన్నారు. ఆ సమయంలో వెంకటకృష్ణ అతనిపై దాడి చేసి కులం పేరుతో దూషించాడన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని భగత్ సింగ్ గ్రంధాలయంలో మంగళవారం మహాకవి శ్రీశ్రీ 114వ జయంతి సభ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ముర్తుజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రధాన వక్తలు అరసం జిల్లా అధ్యక్షులు ఎస్. ముర్తుజా, బి.శంకరయ్య, సీనియర్ పాత్రికేయులు మాదాల శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీశ్రీ తన రచనల ద్వారా సమాజం లోని రుగ్మతలను ఎత్తి చూపుతూ మార్పు కోసం తన కలానికి పదును పెట్టారని అన్నారు. శ్రీశ్రీ రచనలు అంటే ఒక చైతన్యం, స్ఫూర్తి, ఉత్తేజం, అభ్యుదయం అంటూ కొనియాడారు. నీలకంఠ మాచారి శ్రీశ్రీ రచనలపై స్వీయ కవిత వినిపించారు. నాయకులు మహమ్మద్ రఫీ, మద్దిలేటి, మహబూబ్ బాష, కుపేంద్ర,

శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ శ్రీశ్రీ సాహిత్య గొప్పతనాన్ని వివరించారు. ప్రజాకళాకారులు చిన్న బాలహుస్సేని, వీరసేన, రమణ శ్రీశ్రీ రాసిన పాటలను పాడి వినిపించారు. కార్యక్రమంలో సింహాద్రి రామ్మూర్తి, వెంకటరెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని 3వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు షాలి ఫైల్ మాన్, నగేష్ ఆధ్వర్యంలో షేక్ అబ్దుల్, సయ్యద్ ఉమర్, షేక్ జాకీర్, షాషావలి, నూర్ తదితరులు శ్రీశైలం టిడిపి అభ్యర్థి బుడ్డ రాజశేఖర్ రెడ్డి సతీమణి బుడ్డా శైలజమ్మ సమక్షంలో టిడిపిలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ముస్లిం మైనార్టీలకు అమలుపరిచిన సంక్షేమ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి కొనసాగిస్తామని హామీనిచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ ప్రజలు టిడిపికి చేయూతనిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బుడ్డా శైలజమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు

ఈవిఎంలపై అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈవిఎంలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు కార్యకర్తలు, నాయకులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, సభ్యులకు ఈవిఎంలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఈవిఎంల మీద అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైసిపి నాయకులు, కార్యకర్తల మీద ఉందన్నారు. మే 13న ఎన్నికల పోలింగ్ రోజు వరకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పోరాడి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్ అబ్దుల్ ఫైజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా : డిఎస్‌పి

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని సమసాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు కోరారురు. మంగళవారం కొత్తపల్లి మండలంలోని దుద్యాల, శివపురం గ్రామాల్లో డిఎస్‌పి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలందరూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో బిఎస్ఎఫ్ డిఎస్పి, ఆత్మకూరు సిఐ నాగభూషణ యాదవ్, కొత్తపల్లి ఎస్ఐ హరి ప్రసాద్, పోలీసులు, బిఎస్ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి విజయం కోసం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలుపు కోసం కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు, పార్టీ తాలూకా నాయకులు సిపి శ్రీనివాస్ రెడ్డి అలియాస్ వాసు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం గంగమ్మ దేవాలయం వీధి, ఆశ్రమం వీధి, అమ్మవారి శాల వీధి, పద్మనాభ వీధులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భూమా అఖిల ప్రియని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి.ప్రసాద్ రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, గుండా మణి, రామాచారి, మనోహర్ ఆచారి, హర్ష కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న సిపి శ్రీనివాస రెడ్డి

విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు : ధారా సుధీర్

ప్రజాశక్తి - పాములపాడు

గడిచిన ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేసి విప్లవాత్మక మార్పులు తెచ్చారని, మళ్లీ వైసిపికి ఓటు వేసి గెలిపించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధారా సుధీర్ ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని వేంపెంట గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికి తిరిగి జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్ రావు, జెసిఎస్ కన్వీనర్ టి.నాగరాజు, మండల వైస్ ప్రెసిడెంట్ మాలిక్ బాషా, సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు చౌడయ్య ఎల్వి రమణారెడ్డి, చలమారెడ్డి, భాస్కర్, జబ్బారు, సర్పంచులు, చింతల నారాయణ, వరప్రసాదరావు, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ప్రభాకర్, సమ్మద్, బాలేశ్వర్ రెడ్డి, బంగారు బాషా, బాలు నాయక్, శివలింగం, నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ ధారా సుధీర్

FORMAT C-1
(For Candidate to publish in News Paper, TV)
Declaration about Criminal Cases
(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **B. VIRUPAKSHI**, H.No. 1-43, BC Colony, CHIPPAGIRI-518 396, Chippagiri Village & Mandal, Kurnool District. Andhra Pradesh
Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**
Name of the Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**
Name of the Constituency : **147 - Alur Assembly Constituency**

I, B. VIRUPAKSHI, S/o. **Late Chinna Anjinaiah** a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

(A) Pending Criminal Cases

SL. No	Name of the Court	Case No. & Dated	Sections of the concerned and brief description of offence(s)
1.	JMFC, Alur	FIR No. 68/2014 of Aspari PS, Kurnool Dist.	Under Section 188 R/w 34 IPC Conducted Public meeting without permission Violation of Model Conduct of Code (MCC)

Sd/ B. VIRUPAKSHI
147 - Alur Assembly Constituency

ANNEXURE-27
FORMAT C-1
Declaration about Criminal Cases
As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **UMMADI PEDDA MUNI REDDY**, S/o Ummadi Musal Reddy, House No.3-26, Gundla Singavaram (Village), Owk (Mandal), Nandyal District, Andhra Pradesh
Political Party : **INDEPENDENT**
Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**
Name of the Constituency : **17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY**

I, UMMADI PEDDA MUNI REDDY a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

SL. No.	Case No and Dated	Status of the Case(s)	Status of the Case(s	Sections of the concerned and No brief description of offence(s)
1	Crime/FIR No. 50/ 2021 II Town Police Station, Nandyal, Nandyal District in CC No. 1377/2022	Hon'ble Judicial First Class Magistrate, Nandyal	For Trail	U/secs. 177, 182, 199, 420, 419 r/w 34 I.P.C (False information given to public servant knowingly, false statement made in declaration which us by law receivable as evidence cheating | punishment of cheating)

Sd/ UMMADI PEDDA MUNI EDDY
17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY

ఎన్నికలు నిర్వహణకు సహకరించండి

- ఎన్నికల అబ్జర్వర్ మిర్ తారిఖ్ అలీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించాలని ఆదోని,ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల ఎన్నికల అబ్జర్వర్ సాధారణ ఎన్నికల పరిశీలకులు మిర్ తారిఖ్ అలీ పేర్కొన్నారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్ నిర్వహణ జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అలాగే ఆదోని నియోజకవర్గంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మే నెల 2 తేది, 5 తేదిన పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు జరిగే ఈవిఎం కమీషనింగ్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ఆదోని పట్టణంలో ఉన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, మల్లికార్జున విద్యాలయ, వాల్మీకి నగర్‌లో జి విశ్వేశ్వర పాఠశాల, పాత టిజిల్ పాలిటెక్నిక్ కాలేజ్, మేదరగిరిలో ఉన్న గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఉన్న దాదాపు 23 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో మౌలికలు సదుపాయాలతో పాటు తాగునీరు, విద్యుత్, ర్యాంప్, పటిష్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్/ఆదోని ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మ, తహసీల్దారు హసీనా సుల్తానా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల అబ్జర్వర్

బైక్ ర్యాలీలో సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

బంగారు భవిష్యత్తుకు

వజ్రాయుధం ఓటు హక్కు : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - ఆదోని

బంగారు భవిష్యత్తు కోసం వజ్రాయుధం లాంటిది ఓటు హక్కు అని సబ్ కలెక్టర్, ఆదోని ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మ అన్నారు. మంగళవారం ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి రిలయన్స్ ట్రెండ్స్, ఎన్జీవోస్ కాలనీ, నోబుల్ కాలేజ్, గణేష్ సర్కిల్ మీదుగా బుడేకల్, హవన్నపేట్, ఏమేం రోడ్, భీమా సర్కిల్, మున్సిపల్ ఆఫీస్ వరకు మున్సిపల్, సెక్టరుల అధికారులు, బిఎల్వోలు, పోలీసులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందితో అవగాహన కోసం బైక్ ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 18 సంవత్స రాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ నమోదు శాతాన్ని పెంచుకోవాలసిన అవసరం ఉందన్నారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిఎస్పి ధీరజ్, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ పాల్గొన్నారు.

నాటు సారా బట్టిలను ధ్వంసం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలో మంగళ వారం ఉదయం తెల్లవారు జామున 6 గంటల సమ యంలో ఆదోని ప్రాంతం లోని రణమండల కొండ, ఎల్లమ్మ కొండ పరిసర ప్రాంతాలలో ఐదు స్థావరాలలో అక్రమ నాటు సారా తయారీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు సెబ్ సీఐ విన్నీలత డీటీఎఫ్ సీఐ నరస నాయుడు తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ ఐదు స్థావరాలలో 4600 లీటర్ల బెల్లం ఊట, 60 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసి వీటికి సంబందించి ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయటం అయినదిని తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకుని రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ దాడులలో ఆదోని సెబ్ ఎస్ఐ ఇస్మాయిల్, డీటీఫ్ ఎస్ఐ వీరాస్వామి, సెబ్ సిబ్బంది శాంతరాజు, సోమేశ్వర్, ముని రంగడు, శ్రీనివాసులు, వెంకట రాముడు, రామచంద్ర, రాముడు, కరుణాకర్,బాదుల్ల పాల్గొన్నారు.

వైసిపిని సాగు నంపుదాం : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన సీఎం జగన్‌కు ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదోని మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి మీనాక్షి నాయుడు అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు సమక్షంలో పట్టణం లోని 10వ వార్డు వైసీపికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. మాజీ కౌన్సిలర్ దస్తగిరితోపాటు పలువురికి మీనాక్షి నాయుడు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ టిడిపి పథకాలకు ఆకర్షితులై చేరినట్లు వెల్లడించారు. టిడిపి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కర్నూలు పార్లమెంటు మైనార్టీ సెల్ అధ్యక్షుడు అప్సర్ బాష, బుద్ధారెడ్డి, చాంద్బాషా మహమ్మద్ ఉన్నారు.

టిడిపిలో చేరిన దస్తగిరి

జాలిమంచి వాసులు టిడిపిలో చేరిక : ఆదోని నియోజకవర్గం జాలమంచి గ్రామం వైసీపీ నేతలు దండు శ్రీరాములు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. నాగరాజు, ఎన్ వెంకటేష్, హనుమంతు, శ్రీరాములు, నారాయణ, వెంకన్న, శేషగిరి రంగయ్య, గోపాల్, బసవల్లి ఈరన్న, మల్లయ్యలకు మీనాక్షి నాయుడు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, గోవిందు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి గల్లంతు ఖాయం : వైసిపి

ప్రజాశక్తి - కౌతాళం

రాబోయే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని దీంతో ఫ్యాన్ గాలికి కూటమి గల్లంతు కావడం ఖాయమని వై బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మెలి గనూరులో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి నది చాగి, కుంభలనూర్, కుంభలనూర్ క్యాంపులు, మురళి, గుడి కంబాలి, వల్లూరు, హాల్వి తదితర గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలు టిడిపి పాలనను వైసిపి పాలన పోల్చుకొని సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా వై బాలనాగిరెడ్డిని నాలుగవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లింగన్న గౌడ్, మహేష్, వీరేష్, అనిల్, బుచ్చిరాజు, బసవ ప్రభు, చెన్నప్ప తదితరులు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశాయి ప్రహల్లాద చారి, నాయకులు దాట్ల కృష్ణం, రాజు మహేందర్ రెడ్డి, నాగరాజు గౌడ్, ఏకం రెడ్డి, రామన్న గౌడ్, ఎంపీపీ అమ్రేష్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, కో ఆప్షన్ నెంబర్ మాబు సాబ్ సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, మరి గౌడ్ పాల్ దినకరన్, అవతారం తిక్కయ్య, వడ్డే రాముడు, అబ్దుల్ సమద్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైసిపి నాయకులు

కూటమి అభ్యర్థులను గెలిపించండి : టిడిపి

ప్రజాశక్తి - దేవనకొండ

ఆలూరు ఎమ్మెల్యే వీరభద్ర గౌడను, కర్నూలు ఎంపీగా కురువ నాగరాజ్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల టిడిపి బోజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, ఆలూరు జనసేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్పలు కోరారు. మంగళవారం మండల కేంద్రమైన దేవనకొండలో ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేదని, టిడిపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండ్లకొండ రాందాస్ గౌడ్, ఉచీరప్ప,బడిగింజల రంగన్న, మలకన్న, రామారావు నాయుడు, మల్లయ్య, బండ్లయ్య, మల్లికార్జున గౌడ్, పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

అభివృద్ధి చేసేవారినే గెలిపించండి

ప్రజాశక్తి - హాలహర్వి

ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ, కర్నూలు ఎంపీ అభ్యర్థి కురువ నాగరాజ్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, క్లస్టర్ ఇంఛార్జి పాలరెడ్డి మంగళవారం మండలం లోని బల్లూర్, సిద్దాపురం, అమృతాపురం గ్రామాల్లో ఇంటి ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి అందించే సూపర్ సిక్స్ పతకాల్లను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. టిడిపి నాయకులు అసుండీ శ్రీధర్ భండారు మారుతి, ఉమకాంతా, లేపాక్షి,తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

ANNEXURE-27
FORMAT C-1
Declaration about Criminal Cases
As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **KOMMUSANI PEDDA KAMBAGIRI SWAMY**
S/o Kambaiah (Late) H.No.2-322, Cherlopalli (Village) Owk Mandal, Nandyal District, Andhra Pradesh
Political Party : **INDEPENDENT**
Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**
Name of the Constituency : **17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY**

I, KOMMUSANI PEDDA KAMBAGIRI SWAMY a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

SL. No.	Case No and Dated	Status of the Case(s)	Status of the Case(s	Sections of the concerned and No brief description of offence(s)
1	Crime No./FIR No. 20/2016, of Owk Police Station, Nandyal District in CC No. 100/2016	Hon'ble Judicial First Class Magistrate, Banaganapalle	For arguments	U/sec 420 r/w 34 of IPC (The candidate and others falsely implicated as Accused in the above case for nonpayment of royalty for doing mining)

Sd/ **KOMMUSANI PEDDA KAMBAGIRI SWAMY**
17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY

ANNEXURE-27
FORMAT C-1
Declaration about Criminal Cases
As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **KUNUKUNTLA RAMUDU**
S/o Kunukuntla Nadipenna, H.No. 6-115/8, CCR Colony, Owk (Village & Mandal)
Political Party : **INDEPENDENT**
Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**
Name of the Constituency : **17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY**

I, KUNUKUNTLA RAMUDU a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal anteced-ents.

SL. No.	Case No and Dated	Status of the Case(s)	Status of the Case(s	Sections of the concerned and No brief description of offence(s)
1	Crime No/ FIR No.164/2019 of Owk Police Station, Nandyal District in PRC No. 21/2021	Hon'ble Judicial First Class Magistrate, Banaganapalle	For committal	U/secs. 302, 201, 419, 468, 471, 420, 120b r/w 34 of IPC. (Murder screening of evidence punishment for cheating by personation, forgery for the purpose of cheating, using as genuine a forged document and electronic device, cheating for punishment, conspiracy)
2	Crime No. /FIR No. 24/2019 in CC.No. 353/2019 of Owk Police Station Nandyal District.	Hon'ble Judicial First Class Magistrate, Banaganapalle	Trail	U/secs. 143, 353, 427 r/w 149 of IPC. (Punishment for Unlawful assembly, assault or criminal force to deter public servant from discharge of his duty, Mischief causing damage to the amount of fifty rupees.)

Sd/ **KUNUKUNTLA RAMUDU**
17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY

వైసిపి మేనిఫెస్టో వివరిస్తున్న విరుపాక్షి

మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఆలూరు వైసిపి అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

తారతమ్యం లేకుండా ప్రజలందరికీ మేలు చేసే వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, నియోజకవర్గ వైసిపి నాయకులు వైకుంఠ, మల్లికార్జున చౌదరి, మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య ప్రజలను కోరారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో గుమ్మనూరు, ఏరూరు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించి ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. సొసైటీ చైర్మన్ మల్లికార్జున, మసాలా పద్మజ, సేనాపతి, లోకనాథ్, మహానంది, కొండ రామాంజనీ, కొలిమి శీను, పెద్ద పెద్దన్న, హనుమంతు, సూరి, చిన్న పెద్దన్న, గిడ్డ పాల్గొన్నారు.

భర్తకు బాసటగా భార్య విస్తృత ప్రచారం

ఆలూరు వైసిపి అభ్యర్థి విరుపాక్షి భార్య రామాంజనమ్మ చిప్పగిరి మండలంలోని కాజీ పురం గ్రామంలో ఎంపిపి జూటూరు హేమలత ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి తన భర్త విరుపాక్షికి ఓటు వేయాలని అభ్యర్థించారు. వైసిపి కో కన్వీనర్ సత్తిరెడ్డి, సర్పంచ్ రమాదేవి, నేమకలు సర్పంచి ప్రేమ్ కుమార్ మహిళలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి :సిఐటియు

ప్రజాశక్తి- సి బెళగల్ : మే డే సందర్భంగా కార్మికుల ఉత్సవాన్ని విజవంతం చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు రంగన్న, ఖాజా, కార్యదర్శి సుందర్ రాజు కార్యకర్తలకు, కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే పండుగలా చేపట్టాలని కార్మికుల ఐక్యతను చాటాలని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం అలుపెరుగనిపోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో పాణ్యం

సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి- పాణ్యం

పాణ్యం నియోజక వర్గం లో అభివృద్ధి కుంటుపడిందని నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ అన్నారు. ఈ రోజు మండలంలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిన్నాపురం, తమ్మరాజుపల్లి, సుగాలి మెట్ట, గోరుకల్లు, కొండ జుటూరు,పాణ్యం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. గౌస్ దేశాయ్ మాట్లాడుతూ అధికార, ప్రతిపక్షపార్టీల నాయకులు ప్రజల సమస్యలు గాలికి వదిలేశారన్నారు. మోయలేని భారాలు ప్రజలపై వేయడంలో ప్రజలు భరించలేక నరకం అనుభ విస్తున్నారని అన్నారు. స్థానిక శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత పాణ్యం అభివద్ధికి ఏమాత్రం చొరవ చూపలేదని అన్నారు. నూలు మిల్లు, స్టీల్ ప్లాంట్ కాటసాని నిర్వాకం వల్లే మూత పడ్డాయన్నారు. నేడు డిగ్రీ చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. బస్ స్టాండ్ నిర్మాణం లేక, మరుగు దొడ్లు లేక ప్రజలు ఎండకు బస్సుల కోసం వేచివుండటం మనస్సును కలిచి వేసిందని అన్నారు. డిగ్రీ కళాశాల మంజూరు అయినా కనీస వసతులు లేక విద్యార్థులు చేరడం లేదని అన్నారు. నంద్యాల జిల్లా సిపిఎం కార్యదర్శి టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ గోరుకల్లు గ్రామం లో నీటి బుడగలు ఏర్పడి ఇండ్లలోకి నీరు చేరుతుంటే అధికార,ప్రతిపక్ష పార్టీలు ప్రేక్షక పాత్ర వహించాయన్నానరు. సిపిఎం ప్రజల తరుపున పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కరించిందని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎ.నాగరాజు

మాట్లాడుతున్న సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయి, వాహనంపై లక్ష్మీనరసింహయాదవ్

మాట్లాడుతూ కొండజుటూర్ నానో కెమికల్ పరిశ్రమ పెట్టినపుడు ప్రజల పంటలకు,ఆరోగ్యాలకు భంగం కలుగుతాయని భావించి ప్రజల తరుపున పోరాడిన ఏకైక పార్టీ సిపిఎం అన్నారు. సోలార్‌లో భూములు కోల్పోయిన పిన్నపురం రైతుల పక్షాన నిలబడి వారికి అండగా వున్నది ఎర్రజెండా అని అన్నారు. నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మినరసింహయాదవ్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ,రెండు లక్షల ఉద్యోగాలు, ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి సిపిఎం సుత్తికొడవలినక్షత్రం గుర్తుకు, ఎంపీకి నా హస్తం గుర్తుకు ఓటు వేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, రైతు సంఘం నాయకులు రామ చంద్రుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రతాప్ , వెంకటాద్రి ,ప్రజా నాట్య మండలి సభ్యులు పాల్గొన్నారు.

కొచ్చెరువు నీళ్లు తెప్పిస్తానని మాటతప్పిన కాటసాని

మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె : కొచ్చెరువు నుండి దద్దనాల ప్రాజెక్టుకు నీళ్ల తెప్పిస్తానని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట తప్పి రైతులను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని పసుపల , పాతపాడు, మీరాపురం , యాగంటి పల్లె గ్రామాలలో ప్రజాబలం కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 2019 ఎన్నికలప్పుడు కొచ్చెరువు నుంచి దద్దనాల ప్రాజెక్టుకు నీళ్ల తెప్పిస్తానని మాట తప్పి రైతులను నిలువునా మోసం చేశారని విమర్శించారు. హంద్రినీవా నీళ్ళను కొచ్చెరువు నుండి దద్దనాల ప్రాజెక్టుకు తీసుకురాకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని చెప్పిన ఏ మొహం పెట్టుకొని ఈ ప్రాంత ప్రజల వద్దకు ఓట్లకు వస్తారని ప్రశ్నించారు. టిడిపి పాలనలో రూ.22 కోట్లతో ఎస్ఆర్‌బిసి కాలువ నుండి దద్దనాల ప్రాజెక్టుకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చాక దద్దినాల చెరువుకు నింపకుండా పడమటి పల్లెలను, రైతులను దారుణంగా మోసం చేసారన్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పసుపల చెరువును నింపుతామని బిసి హామీ ఇచ్చారు. ఎస్ఆర్‌బిసి కాలువ ద్వారా దద్దినాల చెరువుకు ప్రతి సంవత్సరం నీళ్లు నింపుతామని, గ్రామాలలో సిసి రోడ్స్, డ్రెయినేజి, పొలాలకు గ్రావెల్ రోడ్ పూర్తి చేస్తామన్నారు. పసుపల నుంచి గుండం మల్లిఖార్జున స్వామికి తారు రోడ్ వేపిస్తామని బిసి హామీ ఇచ్చారు. నవ రత్నాలు అంటూ గొప్పలు చెబుతున్న వైసిపి నవ మోసాలు చేసిందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం కరెంటు బిల్లులు ఐదేళ్లలో 9 సార్లు పెంచి ప్రజలను వంచిందన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జనవరి ఒకటిన జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని యువతను నట్టేట ముంచారని అన్నారు. టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణానాయక్, నాయకులు బాల నాయుడు, షేక్షావలి, కామేష్ ,మాజీ ఎంపిటిసి నాగ శేఖరప్ప,పాతపాడు సర్పంచి బెడదల మహేశ్వరరెడ్డి, సంగు శంకేశ్వరరెడ్డి, నర్ల మధనమోహన్‌రెడ్డి, జోలాపురం హుసేని, లింగాల నాగరాజు యాదవ్, తలారి తిరు మలయ్య, మీరాపురం నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, రేగటి నాగిరెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచి బండి మౌళేశ్వర రెడ్డి, టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

స్వామిరెడ్డినగర్లో టిజి భరత్ భరోసా యాత్ర

సమస్యలు మొరపెట్టుకున్న స్థానికులు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలకు 50 ఏళ్ల దాటితే రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని 16వ వార్డు పరిధిలోని స్వామిరెడ్డి నగర్లో టి జి భరత్ భరోసా యాత్ర పేరుతో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వికలాంగుల పింఛన్ రూ 6 వేలకు పెంచుతున్నామని, 100 శాతం అంగవైకల్యం ఉంటే రూ. 15 వేలు అందిస్తామన్నారు. ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు.ప్రతి పేద కుటుంబాన్ని సంపన్నులుగా మార్చేందుకు తమ తెలుగుదేశం ప్రభుత్వంలో కృషి చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్న మద్య తరహా పరిశ్రమలకు రూ. 10 లక్షల సబ్సిడీ ఇస్తామని చెప్పారు. యువతకు ప్రతి సంవత్సరం 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు తప్పకుండా కృషి చేస్తానని యువతకు భరోసా ఇచ్చారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే కర్నూలులో తాను ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరత్ చెప్పారు. నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నేతలు రామాంజనేయులు, బాబ్జి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.